బొజ్జీ! రెండు చేదలు నీళ్ళందుకో. పొలికేక పెట్టాడు వెంకన్న. గ్లాసులు బొర్లిస్తూ హమ్మయ్య అనుకోబోతున్న బొజ్జి ఆ కేకకు వులిక్కిపడి అటువైపు పరుగుపెట్టాడు. అతను బావివద్దకెళ్ళి చేద చేతిలోకి తీసుకునేసరికి హడావిడిగా రెండు అండాలు, కాగులు దొర్లుకుంటూ వచ్చాయి నాటిని చూసి ఉస్సురంటూ చేతిలో చేద క్రిందపెట్టి పొయ్యిదగ్గరకెళ్ళి. "కాస్తేమైనా తింటానికి పెట్టండి సంతులుగారూ.. ఆకలితో అన్ని నీళ్ళు చేదలేను" అన్నాడు బొజ్జీ

"తొమ్మిదన్నా కాలేదు ఏమయ్యావగలు పోతుండావు. ఆ మాత్రపు పనికి. ఎళ్ళెళ్ళవయ్యా.... ఎంత తిన్నా అంతేగానీ" అంటూ ఈసడించాడు తన సొమ్మంతా పడితిన్నట్టు

ఇంక అడిగి లాభం లేదని నీరసంగా బావివైపు వెళ్ళాడు బొజ్జీ

తన ఒంట్లోని ఓపికతో పిండుతోందా అన్నట్లు ఒక్కో బకెట్ పోస్తోంటే నీరసం హెచ్చవుతోంది బొజ్జీకి.

"రేయ్! బొజ్జీ!"

యజమాని అరుపుకు బెంబేలెత్తిపోయి ముందు హాల్లోకి పరుగుతీశాడు.

"ఏంరా .... నువ్వెళ్ళక్కడ మెక్కుతూంటే ఇక్కడెవరు చేస్తార్రా" అంటూ మూడవకను విప్పాడాయన.

"అది కాదండీ .... సంతులుగారు నీళ్ళు తోడమంటేనూ...."

"ఏడిశావు వారికేం కావాలో చూడు."

అప్పటికే ఓ టేబిల్ ముందు సర్దుకు కూర్చున్నవారి వద్ద కెళ్ళి "ఏం కావాలండీ?" అని వినయంగా అడిగాడు.

ఆ నలుగురిలో ఇద్దరు పాతవారే.

"మీరేం తీసుకుంటారండి?"

"ఏదో ఒకటి లెండి" అని నసుగుతూ "పెసరట్టుందటోయ్" అని అడిగి "మరి మీకో" అన్నాడు భీమారావు.

"అందరికి అదే నాలుగు పెసరట్లు తీసుకురావోయ్" అన్నాడు పార్వతీశం.

"ఉప్మా లేందే పెసరట్టు మజా ఏముందండీ.... నాలుగు ఉప్మా.. కూడా తీసుకొస్తానండీ"

"సరే రానీ" అన్నాడు భీమారావు.

గుమ్మం వరకూ పరుగు బెట్టినట్లు వెళ్ళి.... మళ్ళీ అంత వేగంగానూ వెనక్కు వచ్చి.... సార్! అనే అతన్ని చూసి.

"ఏం పెసరట్టులేదా? కొంపదీసి" అని అడిగాడొక బంగారు బాబు.

"కాదండీ ఇడ్లీ వేడిగా వుందండి. ఈ రోజు కొబ్బరి చట్నీ బ్రహ్మాండమండి.

> తోడులేని ఒంటరి జీవికి సానుభూతితో కూడిన తోడు దొరికితే ఆ జీవితం మలుపు తిరిగినట్లే మరి!

# మలుపు



ఉషాజ్యోతిదేవి

అసలు ఇక్కడి అల్లం పచ్చడి గురించి.... అదుగో వార్నడిగండీ" అని ఏకబిగిన ఇడ్లీ తినాల్సిన ఆవశ్యకతను వివరిస్తున్న బొజ్జీని ఆపుతూ....

"ఇంతకీ పెసరట్టు...."

"చెబుతానండీ. పెసరట్లు కాలేలోపు మీరు...."


"ఖాళీగా వుండకూడదంటావు.. కానీ . ఈ వేడి ఇడ్లీ. కొబ్బరి చెట్నీతో పొట్టసగం నిండితే ఆనక జంటకవుల్లా వేంచేసే ఆ ఉప్మా పెసరట్లలో స్వారస్యమే ముంటుందోయ్" అన్నాడింకొక నవకవి

"పోనీ...సింగిల్ సార్. తీసుకురానా?"

"అఖండుడివోయ్. రానీ....ఈలోపు పెసరట్లే కాలిపోను కదా" . అని నవ్వాడు పార్వతీశం.

పరుగున వెళ్ళి నాలుగు పెసరట్లు చెప్పి నాలుగు సింగిల్ ఇడ్లీ తీసుకొచ్చాడు.

ఈ ప్రొప్రయిటర్ కేమైనా బంధువుల కుర్రాడేమో లేకపోతే జీతానికి పనిచేసే




వాళ్ళకు ఈ మాత్రపు బాధ్యత ఎక్కడుంది" అన్నాడు బంగారు బాబు.

"బహుశ జీతం లేని పనివాడేమో" అన్నాడు నవ కవి.

"యూ ఆర్ కరెక్ట్. నే నెక్కువగా వస్తుంటా సి హోటల్‌కు. కుర్రాడు చాల


ఉబ్బసానికి మూలిక

ఉబ్బసాన్ని తగ్గించే మూలిక ఒకటి రాజస్థాన్‌వాస్తవ్యులు స్వర్గీయ శ్రీ శంభునాథ్ గారి మనుమడు శ్రీ కేశవ మోహన్‌లాల్‌చే (పేదవారికి) పంచిపెట్టబడుతున్నది.

ఈ మూలికను ఒక సన్యాసి శ్రీ శంభునాథ్‌కు ఇచ్చారు. నలభై సంవత్సరాలకు పైగా ఆయన ఉచితంగా పంచిపెట్టారు. ఆయన నిస్వార్థ సేవకు మెచ్చి ప్రభుత్వం పింఛను ఇచ్చింది. ఈ సత్కార్యాన్ని తన మనుమనికి అప్పగించి ఆయన సన్యాసి ఆశ్రమము స్వీకరించెను. ఇప్పుడు ఆయన మనుమడు ఈ కార్యభారాన్ని కొనసాగిస్తున్నారు. అయితే భాగ్యవంతులకు ఈ సత్కార్యానికి విరాళ మీయవలసినదిగా విజ్ఞప్తి చేస్తున్నారు. అనేక మంది ఉబ్బసం రోగులు దీర్ఘ కాల వ్యాధి పీడితులు కూడా ఈ మూలిక మూడు మోతాదులు సేవించి ఉపశమనం పొందారు. రోగులు ఈ మూలిక కోసం ఇంగ్లీషులో మాత్రమే వ్రాయండి.

శ్రీ కేశవ మోహన్‌లాల్

పో.బా నెం 11463 కలకత్తా-6.

PRINT ART/IC


తెలివైన వాడు. జీతం బత్తెం లేదు. ఇక్కడే నివాసం" అన్నాడు పార్వతీశం.

"మంచి వ్యాపార లక్షణాలు న్నై. ఇలాంటి వాడు ఏ సినిమాహాలు ప్రక్కనైనా "టీ" కొట్టు పెట్టుకున్నా హాయిగా బ్రతుకుతాడు.

"ఆ.. పెట్టుబడి కావద్దూ దంచినమ్మకు తిన్నదె కూలి లాగ .... విడుపడున్నాడు. చిన్నప్పటినుంచి ఇక్కడే వున్నాడు." అన్నాడు పార్వతీశం.

"వీడికెంతో కొంత జీతమంటూవుంటే.. ఎలాగో తిండి ఇక్కడే గడచిపోతుంది కాబట్టి. కొన్నాళ్ళు కూడబెట్టి అంగడి కాకపోతే జంగిడీ అయినా ఏర్పరచుకుంటాడు" అన్నాడు నవ కవి.

ఆ తరువాత వాళ్ళ మాటలు మరో ధోరణిలో పడినై.

"ఎంతో కొంత జీత మేర్పడితే.... అంగడ కాకపోయినా" అనే మాటలు బాబ్జీ చెవుల్లో ప్రతిధ్వనిస్తున్నై.

ఎక్కడున్నా....ఏపని చేస్తున్నా....అదే యావ. తన కేమైనా జీత మేర్పడాలంటె.... ఇక్కడ వుండకూడదు. కానీ, ఎక్కడుంటాడు? ఇల్లెక్కడుంది తనకు?

ఎంత బీదవాడికైనా ఏదో ఒక ఇల్లుంటుంది. అడుక్కునే వాడైనా ఏ పాటు పారం మీదో....వాడికో కుటుంబం. అదే వాడికి ఇల్లు.

ఎందరో వస్తారు. ఏదో ఒకటి ఆర్డరిస్తారు. గంటల తరబడీ పనికిమాలిన కబుర్లు చెప్పుకుంటారు. "ఇంక ఇంటికి పోవాలి గురూ" అనే వాళ్ళను చూస్తుంటే. "వాళ్ళంతా ఎంత అదృష్టవంతులో" అనుకుంటాడు బాబ్జీ.

కాస్త ఖాళీ దొరికితే చాలు ఏ మూల కుర్చీలోనో కూలబడి .... ఏ స్తంభానికో జారబడి ఊహల్లో ఊగిపోతుంటాడు బాబ్జీ. ఆ అందమైన ఊహల్లో....అతి మామూలు యిల్లు. ఆ ఇంట్లో .... తన కోసం ఎదురు చూస్తూ .... తను రాక ఆలస్యమైతే ఆత్రుత పడుతూ .... ఒక వ్యక్తి. ఆ వ్యక్తి తల్లో.. చెల్లెలో ....భార్యో....అసలు... స్త్రీయో.... పురుషుడో .... స్పష్టంగా తెలీని ఒక భావనా మూర్తి.

ఆ రోజు పంతులు కేకలు పెడుతుంటే లోపల కెళ్ళాడు.

"అబ్బ! ఏం బెట్టురా నాయనా! రా .... రా .... రెండు ముక్కలు నోట్లో వేసుకో" వెకిలి నవ్వు నవ్వుతూ పప్పు రుబ్బుతున్న వరాలమ్మను బతిమాలుతున్నాడు.

"రేయ్ బాబ్జీ, కాసేపు ఆ పప్పు రుబ్బు" అని వురిమి. "రా....రా....వరాలు!" అని మళ్ళీ పిల్చాడు.

"అబ్బ! ఏం తిండి లెగండీ" అని మురిపెంగా నవ్వుతూ చేయి విదిలిస్తూ రోలు వద్దనుంచి లేచింది.

ఉస్సురంటూ కూర్చున్నాడు బాబ్జీ. అందరి కన్నా ప్రత్యేకంగా వరాలమ్మను చూస్తాడు పంతులుగారు. ఎందుకనో వాడి కర్థంకాదు. దానితో మాట్లాడే టప్పుడు మామూలు విషయాల కూడా వికవిక నవ్వుతాడు. వరాలమ్మ కూడా "ఏంటో మీ కభిమానంగానీ పంతులుగారూ....మీ వల్ల ఇక్కడ చెయ్యగలుగుతున్నాను గానీ ఆడదానిమీద ఈపాటి జాలి చూపించే వాళ్ళెవరున్నారీ రోజుల్లో" అంటూ మెచ్చుకుంటూ........ మొగమాటపడుతూ........ తింటోంది.

"హె....హె....ఆడాళ్ళమీద కాకపోతే జాలి మొగాళ్ళ మీదుంటుందా" అని మరో వెకిలినవ్వు నవ్వాడు.

ఆ నవ్వు చూస్తే బాబ్జీకి ఒళ్ళు మండుతుంది. ఎప్పుడూ ఆ ముఖం మాడిన పెనరట్టులాగ ధుమధుమలాడుతూ.... గొట్టు కంపు కొడ్తూ వుంటుంది. వరాలమ్మతో మాత్రం ఎక్కడ లేని దయా....ఛీ.... దయా....పాడా. వెధవ వెకిలి నవ్వు మనసులోనే ఈసడించుకున్నాడు బాబ్జీ.

బాబ్జీ రుబ్బలేక మాటి మాటికీ చేయి మారుస్తూ అవస్థపడుతూంటే వరాలమ్మ చూడలేక త్వరగా ముగించి వచ్చి. "ప్రక్కకు తప్పుకోవయ్యా నా పని నాకు తప్పదుగానీ" అంది.

"ఫరవాలేదులే దున్నపోతులా తింటాడు. ఆ మాత్రం చెయ్యలేడా" అన్నాడు పంతులు.

సంయోగంలో నిద్దురలేదు
వియోగమైతే నిద్దురరాదు
కంటికి నిద్దుర కరువైనప్పుడు
పగటికి, రాత్రికి తేడాలేదు!

—వి శరవి

"ఫరవాలేదులేవయ్యా పంతులుగారూ నా పని నాదే. ఇది రుబ్బనాకే నెలొచ్చేసరికి డబ్బులడుక్కోత్తన్నా. పైన నువ్వు పెట్టే తిండి తింటన్నా. తిన్న దరగొద్దా.. నువ్వు లెగబ్బాయ్" అంటూ రోలు దగ్గర కూర్చుంది.

ఇట్లాంటివి అడపా దడపా జరుగుతూనే వుంటాయి. కానీ ఈ రోజు ఒక ఆలోచన తట్టుకుంది బాబ్జీ బుర్రలో. ఆ ఆలోచన చాల ఆనందాన్నిచ్చింది. వరాలమ్మ చాల మంచిగానూ, దేముడిలాగానూ అనిపించింది. వెంటనే ఆమె పట్ల ప్రేమ... ఆత్మీయత.... భక్తి పుట్టుకొచ్చాయి. బాబ్జీకి క్రొత్తగా సంతోషం, బలం వచ్చాయి.

"పోనీ పిండి తోస్తూవుంటాలే" అంటూ కాస్తజరిగికూర్చున్నాడు. చీకట్నలెగిసింత దూరం రావటం. ఈ తిప్పలన్నీ నీ కెందుకు? హాయిగా తిని తొంగోక" అంది.

"నే క్కడే వుంటే తిండీ, బట్టా సరిపోతంది. అందరిలాగే రాత్తిరెల్లి పొద్దున్నె వస్తె, నాక్కూడా వారం వారం డబ్బులిస్తా రయ్యగారు. ఆ డబ్బు దాసుకుని....బాబ్జీ ఇంకా వాక్యం పూర్తి చెయ్యనేలేదు పంతులుగారి ద్వారా మంత్రోపదేశం అయిన యజమాని నిప్పుదొక్కినట్లు వచ్చాడు.

"ఒరేయ్! ఏంటిరా వాగుతున్నావు? ఏలెడు పెధవని దిక్కూ మొక్కూ లేదని చేరదీసి ముప్పూటలా మేపుతుంటే నీకు జీతాలు కావాల్రా? ఒరేయ్ నీలాంటి నాళ్ళ నెలా వుంచాలో నాకేకాదురా ఆ దేముడి క్కూడా తెలుసురా. బుద్ధి భూములేలితే రాత గాడిదలు గాసిందనీ.... ఈరోజు నేను మెడబట్టి గెంటితే అడుక్కుతిన్నా ముద్దె య్యడురా నీకెవడూనూ."

బిత్తరపోయాడు బాబ్జీ ఆ వాగ్ధాటికి. అందరిలాగే వాడూ పనిలోకి రావాలనుకోటం అంత తప్పు విషయం అనుకోలేను అయినా యిన్నాళ్ళు వాడి వుద్దేశ్యం..యజమాని ఆదరించి అన్నం పెట్టిన మహానుభావుడనే. ఆ విశ్వాసమే ఒక్కొరుగని కష్టం చేయించింది. కాని ఈ రోజు ప్రయత్నంగానే అనేశాడు. "ఎందుకు వెయ్యరు ముద్ద? ఇక్కడ చేసే చాకిరీ చేస్తే ఎక్కడయినా వేస్తారు."

ఆ మాటతో శివమెత్తిపోయాడు యజమాని.

"ఏమన్నావురా?" అంటూ రోలు పద కూర్చున్న వాడిని జుట్టు పట్టుకుని లేపి "అరేయ్! ఇవాళ కండలు చూసుకుని కొండలనుకుని మురిసిపోతున్నావురా. ఎవడు పెంచాడురా నీకు కండలు?" అంటూ ఎడాపెడా చెంపలు వాయించి ఒక్క విసురున ముందుకు తోశాడు. ఆ విసురుకి గోడకి గుద్దుకొని తల దిమ్మెక్కి అమ్మా! అంటూ కూలబడ్డాడు బాబ్జి.

"పోనీండి బాబుగారూ! ఇందులో అంత విశ్వాసం మాలిన మాట ఏమున్నాదండీ? ఏడ పండితే ఏం బోనాది? పనిలోకి మామూలుగా వత్తాడుగందా" అని సర్దబోయింది వరాలమ్మ.

"చాల్లే నోరుమూసుకో. అలాగని వాడికి చెప్పి పెడుతున్నావా? రోలు దగ్గరే కూర్చున్నాడు.

..........

అడగనా....అడగనా....అడిగేస్తా అనుకుంటూ వరాలమ్మ ముఖంవైపు చూశాడు. బొట్టులేని ముఖంతో .... మాసిన చీర .... చెదరిన జుట్టుతో కాళ్ళ నెడంగా జరిపి .... వళ్ళు బిగించి పప్పురుబ్బుతున్న వరాలమ్మను



"ఆస్తికుడనే అహం కన్న నాస్తికుడుగా వుండడమే మేలు." —వివేకానందుడు

* * *

సంపద ఎక్కువగా ఉన్నచోటనే దారిద్ర్యం ఎక్కువగా కనబడుతుంది. సూర్యుని వెలుగు ఎక్కువగా ఉన్నచోటనే నీడ స్పష్టంగా వుంటుంది. —లాండర్

* * *

దొంగతనంగా పెట్టుకునే ముద్దు బహు తియ్యగా వుంటుంది! ఎక్కువ రోజులు జ్ఞాపకం ఉంటుంది కూడా. —లేహంట్

సేకరణ : మానుపాటి గీతాంజలి

దీర్ఘ వ్యాధులకు ఉత్తమ సిద్ధ వైద్యం!



హస్త ప్రయోగం, అంగము చిన్నదై అవసర కాలమందు అసంతృప్తి, శుక్లనష్టము, నపుంసకత్వము, హెర్నియా, చర్మవ్యాధులు, పొట్టు ద్వారా కూడా వైద్యం చేయబడును. వరిబీజము(బుడ్డ), మూత్ర వ్యాధులు ఆపరేషన్ లేకుండ..రండి.

డా॥ దేవర, ఫోన్ 551, మార్వాడీ గుడివద్ద, తెనాలి. బ్రాంచి: 9-డి, శివాజీ స్ట్రీట్, మద్రాసు-17.

SUVARNA

ఉచిత స్టీరియో సంగీతం

PHILIPS

రిసెప్షన్, శుభకార్యాలకు కనీసం 3 రోజులు ముందుగా సంప్రదించండి.

సోనోవిజన్, ఏలూరు రోడ్డు, విజయవాడ-2.

SUVARNA

ఉచితము ఉచితము ఉచితము

తెల్ల మచ్చలు

మా వైద్యము ద్వారా తెల్లమచ్చ రంగు సమూలంగా త్వరితగతిని మామూలుగా మార్చును. మా వైద్యము ఎంత సఫలమైనదో పరీక్షచేసి చూడండి. రోగ వివరములు మాకు వ్రాసి ఒక ప్యాకెట్టు మందు ఉచితంగా తెప్పించుకోండి

తెల్ల వెంట్రుకలు:

పొగడ్త కాదు, మా ఆయుర్వేద తైలము వాడుటవలన వెంట్రుకలు తెల్లబడుట ఆగిపోయి సమూలంగా నల్లగా మార్చును. ఈ తైలము మెదడు మరియు కండ్ల బలహీనతలకు లాభదాయకమైనది. వేలమంది ప్రజలు దీనిని వాడి, లాభము పొంది యున్నారు ఒక సీసా వెల రు. 10/- 3 సీసాల వెల రు. 28/- పోస్టేజి అదనం

MRITYUNJAY SUDHA OWSHADHALAYA, (A.J) (P.o) Katrisari (Gaya




ఏకాకి ద్వీపంలో ఒకచోట రాళ్ళ వగుళ్ళలో కొంచెం మంచినీరుందను కోండి. ఆ నీరు చేదుకోవడానికి మీ పాత్ర వట్టదు. మీరా నీటిని ఎలా త్రాగగలరు?




2. నాలుగు రాళ్ళను ఒక బల్లపై ఎటు చూసినా ఏ రాతికైనా సమానదూరంలో వుండేలా అమర్చటం సాధ్యం కాదు. అయితే సముద్రపు ఒడ్డున అది సాధ్య మవుతుంది ఎలా?

3. ఆటస్థలంలో కొందరు అబ్బాయిలు, అమ్మాయిలు ఆడుకుంటున్నారు. వారందరూ ఒకే కుటుంబానికి చెందిన వారే. అయితే ప్రతీ పిల్లవాడికీ ఎంత మంది సోదరులో అంతే సోదరీమణులున్నారు. అమ్మాయిలకు మాత్రం సోదరీమణులకన్నా మూడు రెట్లు సోదరులున్నారు. అయితే ఎవరెంత మంది?

4. హతుని శరీరం నుంచి బుల్లెట్‌ను తీశారు. కానీ రివాల్వర్ దొరకలేదు. బుల్లెట్ ఆధారంగా ఆ రివాల్వరు కోల్టుదో, స్మిత్ లేక వెస్సన్ కంపెనిదో చెప్ప గలరా?

5. నాలుగు చదరాల సమస్య

ఈ క్రింద అగ్గిపుల్లలతో పేర్చిన అయిదు చదరాలున్నాయి.



వాటిలో రెండు పుల్లలను మాత్రం మార్చి, నాల్గు చదరాలుగా చెయ్యగలరా? అన్నీ ఒకదాని నొకటి తాకుతుండాలి.

6. ఒక అడుగులోతూ, అడుగు వెడల్పూ, అడుగూ ఎత్తూగల కన్నంలో ఎంత మట్టి ఉంటుంది?

—జె. ఎస్.

జవాబులు

1. ఆ శాశీలో గులక రాళ్ళు వెయ్యాలి అపుడు నీరు పైకి ఉబుకుతుంది.

2. మూడు రాళ్ళను ఒకదాని కొకటి సమాన దూరంలో ఉండేటట్లు ఇసుక పై ఉంచి, మధ్యగా, అంతేదూరం లోతుగా గొయ్యి తవ్వి నాల్గవ రాయిని అందులో ఉంచాలి.



3. ఆ కుటుంబంలో ముగ్గురు అబ్బాయిలు, ఇద్దరమ్మాయిలు ఉంటారు.

4 తెలుసుకోవచ్చు. స్మిత్, వెస్సన్ బుల్లెట్లు కుడివైపుకూ, కోల్ట్ బుల్లెట్ ఎడమ వైపుకు గ్రూవ్స్ తిరిగి వుంటాయి.



5. బొమ్మలో చూపించినట్లు మార్చాలి.

6. అందులో ఏమీ వుండదు.

చూస్తూ...."ఎంత మంచిది వరాలమ్మా! లక్ష్మీదేవిలా వుంది" అనుకున్నాడు బాబ్జీ.

"వరాలమ్మా," అన్నాడు తల దించుకుని. ఏమిటన్నట్టుగా చూసింది. కాసేపాగి "వరాలమ్మా, మరే....మరి...." అన్నాడు. తల ఎత్తి చూస్తూ.

"ఏంటయ్యా అదీ చెప్పు" అంది వరాలమ్మ చేతిలో వని ఆపి. అలుపు తీర్చుకుంటున్నట్టుగా ఎగశ్వాస పీలుస్తున్నది.

"మరీ .... నువ్వు నన్నుంచుకోరాదు" అన్నాడు. అమ్మయ్య అనేశాను అని తేలిగ్గా ఊపిరి పీల్చుకున్నాడు.

ఇంతలోనే ఫెళ ఫెళలాడుతూ వంతులుగారి నవ్వు. వరాలమ్మ ముఖాన కూడ చిరునవ్వు.

"భలే.. భలేవాడివిరా. నేనైనా ధైర్యం చేసి అనలేని మాట అనేశావు" అంటూ అప్పుడే అటు వచ్చిన శంకరానితో "ఒరే శంకరాయ్! బాబ్జీగాడు వరాలమ్మ నుంచుకోమని అడుగుతున్నాడ్రా" మళ్ళీ ఇద్దరూ వకవక మన్నారు.

ఈసారి వరాలమ్మ ముఖం కాస్త చిటపట మంది.

"ఏంటి బాబ్జీ!" అంది చెప్పదలచిన దేదో సరిగ్గా చెప్పనున్నట్లు.

అప్పటికే కళ్ళ నీళ్ళ పర్యంతమైన బాబ్జీ దుఃఖం....అవమానం దిగమింగుతూ "అదే కాస్త నన్ను మీ ఇంట్లో వుంచుకొంటే. నీకేమైనా పనులుంటే చేసి పెడతాలే. నాకు తిండి పెట్టక్కర్లా" ఇందులో అంత నవ్వుకోడాని కేముందో అర్థంకాలేదు వాడికి. "వరాలమ్మకు ఇష్టముంటే కాస్త చోటిస్తుంది. లేకపోతేలేదు. వీళ్ళ కేమిటి మధ్య" అని వుడుక్కున్నాడు.

"దిక్కూ మొక్కూ లేనివాడని తనంటె అందరికీ లోకువ. ఏమన్నా హాస్యం" అనుకొని లోలోపలే ఏడ్చుకున్నాడు.

బాబ్జీ మాటల తీరూ....ఆ ముఖమూ చూసేసరికి వరాలమ్మక్కూడా జాలేసింది. "ఏం ఎందుకనీ నా ఇంట్లో వనిచేసి ఇవాళంటే ఏదో నాలుగు వనులు చక్కబెడుతున్నాడు గానీ. నిన్న మొన్నటి వరకు ఆ కప్పులు కడగటం తప్ప మరోటి వచ్చా వాడికి? అప్పుడంతా పీడ్ని కూర్చోబెట్టి. ముప్పూటలా ముక్కు వరకూ మేపలేదూ? అప్పనంగా ఎవడు పెడతాడు వాడికి-నువ్వు పెడతావా?" అని గాండ్రించాడు. యజమాని.

"మావేటి సెయ్యగలంలెండి మా పొట్టలు ఎల్ల మార్చుకోనాకే నానా గడ్డి కరిసి. అర్ధమైన కాడ సాకిరి సేత్తుండాం. ఏం సేసినా

మీలాంటోరికే సెల్లుద్ది" అని అక్కడ్నుంచి తప్పుకుంది వరాలమ్మ.

ఇదంతా గావంచా ఒడిబెట్టి వీపు కేసి రుద్దుకుంటూ మహాసరదాగా చూస్తున్నాడు పంతులు.

బాబ్జీ మనసంతా గజిబిజిగావుంది. తను చేసిన తప్పేమిటో వాడికర్థం కావటంలేదు. యజమాని కోపోద్రేకం, ఆ రాక్షసావతారం పదే పదే కళ్ళముందు నిలిచి ఇన్నాళ్ళూ మా అయ్యగారు.... మా హోటలు....మా పని అని ప్రాకులాడటం ఎంత తెలివి తక్కువో అర్థమవుతోంది.

ఆయనకు తనేం కావాలి? శంకరాయ్ వాళ్ళంతా జీతగాళ్ళు. తను వాళ్ళకంటె హీనమైన వాడు. తన మీదేదో అధికారం వున్నట్లు మాట్లాడాడు. "కండలు చూసుకొని కొండలనుకున్నావు" అన్నాడు. మరి కాకేమిటి? అనుకున్నాడు బాబ్జీ.

ఒంటి మీద తగిలిన దెబ్బలకన్నా ఆలోచనల భారం అధికమై మరీ నిస్సత్తువగా వుంది. భోజనాల వేళ దాటిపోతున్నా ఎవరూ పలకరించిన పాపాన పోలేదు. నెమ్మదిగా లేచి వంటగదికీ, హాలుకీ మధ్య వున్న చిన్న చీకటి గదిలో కొబ్బరికాయల గుట్ట పక్కన ముడుచుకుని పడుకున్నాడు.

దుఃఖం....భయం....నీరసం .... ఆలోచన .... వీటన్నిటి మధ్య ఎప్పటికో నిద్ర పట్టింది.

ఎవరో కుదిపి లేపుతున్నట్లై లేచి కూర్చున్నాడు బాబ్జీ. కళ్ళు విప్పి చూడలేక మళ్ళీ తలవాల్చి పడుకోబోతుండగా "ఏంటి బాజీ?" అని చేయి పట్టుకుని "ఓలమ్మో! ఒళ్ళు పేలిపోతున్నాది. మాఇంటికొత్తావా బాజీ అయ్యగార్నడుగుతాను" జాలిగా అడిగింది వరాలమ్మ.

ఒకసారి కళ్ళువిప్పిచూసి మళ్ళీ మూసుకున్నాడు.

వరాలమ్మ ఏమనడిగిందో మరి....యజమాని కేకలు వెయ్యటం వినబడింది బాబ్జీకి.

"నువ్వు తీసుకెళ్తావా? వాడు సంపాదించుకొచ్చి ఇల్లు నడుపుతాడని చూస్తున్నావు కాబోలు. మళ్ళీ ఈ గడప దాటితే కాళ్ళు విరగ్గొడతా! నువ్వు నాకు చెప్పేదానివయ్యావా?" అని పెద్ద పెద్దగా అరుస్తున్నాడు.

"పర్లేదులే బాబూ! కష్టపడే వోడికి కూడు కరువైపోదు" అంత పెద్దగానూ అంటూ బయటికెళ్ళింది వరాలమ్మ.

వరాలమ్మ రిక్షా పిలుచుకొచ్చేసరికి పంతులు తప్ప తక్కినవాళ్ళంతా చుట్టూ చేరి తలోమాట అన్నారు.

వరాలమ్మ బాబ్జీ రెక్క పట్టుకు లేపి, "ఇన్నాళ్ళూ ఆడిసేత సాకిరి చేయించుకుని, ఇప్పుడిలా ఒట్టి చేతులతో తరమటం ఆ బాబుకే సరిపోనాది" అని సణుక్కుంటూ బాబ్జీతోపాటు రిక్షా ఎక్కింది.

కదిలిపోయే రిక్షాలోంచి చెదరిపోయే చూపుల్ని కూడదీసుకుంటూ కనపడినంత దూరం ఆ హోటలువైపు చూస్తూనే వున్నాడు బాబ్జీ.

ఆ రిక్షా మలుపు తిరిగింది. ★

# ఇంద్రధనుస్సు

## నిప్పులపై నడిచిన పసివాడు

ఫిజీలో ఒక ఉత్సవ సందర్భంగా మైకేలీ మసాయ్ అనే పదకొండు సంవత్సరాల చిన్నవాడు 400 డిగ్రీల వేడిగల ఎర్రని కణకణలాడే నిప్పులపై నడిచాడట. ఈ కార్యక్రమం పదిహేను డిసెంబరు 1972 లో జరిగింది

## పొడవైన వ్యక్తి

రాబర్ట్ వడ్లోవ్ అనే అతడు తన 22. 4వ ఏట ఎనిమిది అడుగుల పదకొండు అంగుళాల పొడవు పెరిగాడు. అతని బరువు 439 పౌనులు.

## అతి తక్కువ బరువుగల పసికందు

మారియన్ చాప్మన్ అనే పసిపాప 1938 జూన్ 5 న పుట్టినప్పుడు. బరువు కేవలం 10 ఔన్సులు మాత్రమే. ఆ పాప $12\frac{1}{4}$ అంగుళాల పొడవుంది. అయితే మొదట పుట్టిన రోజు నాటికి 13 పౌనుల 14 ఔన్సులకు పెరిగింది. ఆ పాపను ఇంక్ పిల్లర్‌తో జాగ్రత్తగా డాక్టర్ డి.ఎ. షియరర్ పెంచారు. 21 వ ఏటకి ఆమె బరువు 106 పౌనులు.

## నాణేలు మింగడంలో ఘనుడు!

ఇంగ్లండులోని కౌంటిడుర్హామ్ వద్ద షెడ్జిఫీల్డు జనరల్ ఆసుపత్రిలో. 54 సంవత్సరాల వృద్ధుని కడుపులో నుంచి 1958 జనవరి 5 న. 366 అర్థపెన్నీలు. 26 సిక్సుపెన్నీలు. 17 త్రిపెన్నీలు. 11 పెన్నీలు నాలుగు షిల్లింగులు. 27 తీగ ముక్కలు. మొత్తం అయిదు పౌనుల ఒక ఔన్సు బరువైన వస్తువులు తీశారు

REGD.
క్రమముగాకాక పోయిన బాధతోకూడిన.
SEALED PACKING
AVAILABLE AT ALL CHEMISTS
Mfrs.: SEENU & CO., MADRAS-21

డా॥ పి.వి.కె.రావ్, K.A., సెక్సుస్పెషలిస్ట్

వైద్యవిద్వాన్ - వైద్యాచార్య, హస్తప్రయోగం, నరముల బలహీనత, అంగముచిన్నదగుట, శీఘ్రస్కలనము-శుక్ల నష్టము. సుఖ రోగములకు మానసిక వ్యాధులకు ఆయుర్వేద చికిత్స. పోస్టుద్వారా కూడా చికిత్స గలదు.
రావ్స్ క్లినిక్
టి. బి. రోడ్, తెనాలి, ఫోన్ : 700